# మోడల్ పేపర్

## సర్వ శిక్షా అభియాన్ - ఆంధ్రప్రదేశ్

## సంగ్రహణాత్మక మదింపు - I (2014-15)

## 4వ తరగతి - తెలుగు

విద్యార్థిపేరు : ............................................................................. సమయం : 2.30 గం.

రోలు నెం. : ..................................................................................... మార్కులు : 100

| విద్యా ప్రమాణం | వినడం మరియు మాట్లాడడం | చదవడం - వ్యక్తపరచడం | | స్వీయరచన | సృజనాత్మకత | భాషాంశాలు | | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| | | మౌ॥ | రా॥ | | | పద జాలం | వ్యాకరణాంశాలు | |
| ప్రశ్నల సంఖ్య | మౌఖికం | | I (10) | II (8) | III (2) | IV (5) | IV (5) | 30 |
| కేటాయించబడిన మార్కులు | 5 | 5 | 10 | 15 | 5 | 5 | 5 | 50 |
| పొందిన మార్కులు | | | | | | | | |
| గ్రేడు | | | | | | | | |

### మౌఖిక పరీక్ష - 10 మా॥

సూచన : వినడం - ఆలోచించి మాట్లాడడం, ప్రశంస వంటి సామర్థ్యాలలో పిల్లల స్థాయిని మౌఖిక పరీక్ష ద్వారా అంచనావేయాలి. వీటికి 5 మార్కులు ఉంటాయి. అదే విధంగా పిల్లలు ధారాళంగా చదవడం గురించి కూడా మౌఖికంగా అంచనా వేయాల్సి ఉంటుంది. దీనికి కూడా 5 మార్కులు ఉంటాయి.

మౌఖిక పరీక్షను రాత పరీక్షకు కొద్ది రోజుల ముందుగానే నిర్వహించుకొని పిల్లల ప్రగతిని నమోదు చేసుకోవాలి.

---

### రాత పరీక్ష - 40 మా॥

## I. ధారాళంగా చదవడం - అర్థం చేసుకోవడం.

**(అ) కింది పేరా చదవండి. ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (5×1=5 మా)**

అనంతరం మహారాజు ఆ బాలుణ్ణి చూస్తూ "నీ ప్రతిభ అనన్య సామాన్యం. ఇదిగో ఈ బంగారు ఉంగరాన్ని ఈ ఉన్నత రత్నపీఠం మీద పెడుతున్నాను. నీవు నిలబడిన చోటు నుండి ఇక్కడి దాకా ఉన్న పట్టు తివాచీ పై పాదం పెట్టకుండా వచ్చి ఉంగరం తీసుకోవాలి. బయలుదేరిన చోటుకి తిరిగి వెళ్ళాలి. ఇలా చేయగలిగితే ఈ సువర్ణాంగులీయకమే నీకు అధికార చిహ్నంగా భాసిస్తుంది." అని పలికాడు. బాలుడైన తిమ్మరుసు మహారాజు పెట్టిన పరీక్షను అంగీకరించాడు.



www.venuschool.weebly.com 8500218589

1. పై పేరాలో "ఇతరులకు సాధ్యం కానిది" అని అర్థం వచ్చే పదాన్ని గుర్తించండి. రాయండి.

జ. ______________________________

2. పై పేరా ఏ పాఠం లోనిది?

జ. ______________________________

3. పై పేరాలో ఎవరు ఎవరికి పరీక్ష పెడుతున్నారు?

జ. ______________________________

4. పై పేరాలో ప్రతిభావంతుడైన బాలుని పేరేమిటి?

జ. ______________________________

5. పై పేరాకు శీర్షిక పెట్టండి.

జ. ______________________________

**(2) కింది పదాలను చదవండి. 'జాతీయ జెండా' గేయం ఆధారంగా వాటిని జతపరచి రాయండి.**

**(5×1=5 మా)**

| | | |
|---|---|---|
| ♦ మూడు రంగులతోడి | జాతీయ జెండా | 1. ____________ |
| ♦ చక్కగా పాలించు | వెలసిన జెండా | 2. ____________ |
| ♦ విశ్వమోహనముగా | ముచ్చట గూడి | 3. ____________ |
| ♦ తోడు నీడయి | వెలిగిన జెండా | 4. ____________ |
| ♦ వీర భారతజాతి | ధర్మచక్రమ్ముగూడి | 5. ____________ |

## II. రాయడం (స్వీయరచన)

**(1) కింది వ్యాసరూప ప్రశ్నలలో ఏదేని ఒకదానికి 5, 6 వాక్యాలలో సమాధానం రాయండి. (1×5=5 మా)**

1. "ఇప్పుడంతా ప్లాస్టిక్ యుగమే బాబూ" అని కాగితపు సంచి అంది కదా! ఈ పరిస్థితిని మార్చాలంటే మనమేం చేయాలో రాయండి. (లేదా)

2. 'వర్షాలు' గేయ సారాంశాన్ని సొంత మాటలలో రాయండి.

జ. ______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________



www.venuschool.weebly.com 8500218589

**(2) కింది లఘు ప్రశ్నలలో ఏవైనా రెండు ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

**(5×2=10 మా)**

(అ) వినాయకచవితి మత సామరస్యానికి ప్రతీక ఎందుకు?

జ. ________________________________________

________________________________________

(ఆ) కల రాకముందు ప్రజ్ఞ ఏం చేసింది?

జ. ________________________________________

________________________________________

(ఇ) పరమానందయ్య శిష్యులు చేసిన తెలివితక్కువ పని ఏమిటి?

జ. ________________________________________

________________________________________

(ఈ) పరీక్షలో నెగ్గిన తిమ్మరుసును మహారాజు ఏమని అభినందించాడు?

జ. ________________________________________

________________________________________

(ఉ) వాన కురిసేటపుడు మీకు ఎలా ఉంటుందో రెండు వాక్యాలు రాయండి.

జ. ________________________________________

________________________________________

(ఊ) మన జెండాను వర్ణించి రాయండి.

జ. ________________________________________

________________________________________

## III. సృజనాత్మక వ్యక్తీకరణ (1×5=5 మా)

**(అ) కింది వానిలో ఏదేని ఒక ప్రశ్నకు సమాధానం రాయండి.**

1. "సూది కథ"లో సూదిని జారవిడిచి శిష్యులు తాటి మొద్దును తెచ్చిన సందర్భంలో గురువుగారికి, శిష్యులకు మధ్య సంభాషణను వివరించి రాయండి.

లేదా

2. కింది గేయాన్ని పొడిగించండి.
 కోకిలమ్మ పాడగలదు
 జాతీయ గీతం
 కొండ కోన వాగు పాడు
 సంస్కృతి గీతం
 ......................
 ......................
 .......................



www.venuschool.weebly.com 8500218589

## IV. పదజాలం / వ్యాకరణాంశాలు

**(1) కింది వాటికి తగిన సమాధానాలు రాయండి. (5×1=5 మా)**

అ. రంజాన్ మాసంలో పేదలకు దానధర్మాలు విరివిగా చేస్తారు

______________________________

ఆ. కింది వాక్యంలో గీతగీసిన పదం యొక్క వచనాన్ని మార్చి తిరిగి వాక్యం రాయండి.

తినగా తినగా <u>వేపాకు</u> తియ్యగా ఉంటుంది.

______________________________

ఇ. నీకు తెలిసిన ఏదైనా ఒక జంట పదాన్ని సొంతవాక్యంలో రాయండి.

______________________________

ఈ. కింది పదాలను చదవండి.

సంయుక్తాక్షర పదం కింద గీత గీయండి.

సన్నివేశం     విషవాయువులు     తిమ్మరుసు     భాగ్యనగరం

ఉ. కింది పదాలను వరుస క్రమంలో ఉంచి రాయండి.

పాలు     నెయ్యి     పెరుగు     వెన్న.

## V. భాషాంశాలు

**కింది వాటికి తగిన సమాధానాలు రాయండి. (5×1=5 మా)**

1. కింది వాక్యంలో విశేషణ పదాన్ని గుర్తించి గీత గీయండి.

   ఆకాశంలో నల్లని మబ్బులు కమ్ముకున్నాయి.

2. కింది వాక్యంలో క్రియాపదం కింద గీతగీయండి.

   పిల్లి రకరకాల వంటలు వడ్డించింది.

3. కింది వాక్యంలో చదవండి. (., ?) గుర్తులను సరైన చోట ఉంచండి.

   నిన్న నీవు చరణ్ పాఠశాలకు ఎందుకు రాలేదు. అని టీచర్ ప్రశ్నించింది.



www.venuschool.weebly.com 8500218589